# కేసీఆర్‌ను ఏకగ్రీవంగా ఆశీర్వదించాలి



గజ్వేల్ మండలం బయ్యారంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

- ఛత్తీస్‌గఢ్ నుంచి మగ కూలీలు వస్తారని ఊహించామా?
- ప్రతిఒక్కరూ సద్దితిన్నరేవు తలవాలే
- బీఆర్‌ఎస్‌తోనే బయ్యారం గ్రామాభివృద్ధి
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు

గజ్వేల్, అక్టోబర్ 3: గజ్వేల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన కేసీఆర్‌కు గ్రామాల్లో ఏకగ్రీవ తీర్మానాలు చేసిన ఆశీర్వాదించాలని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని బయ్యారంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన సందర్భంగా గ్రామస్తులనుద్దేశించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆడబిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం, కేసీఆర్ కిట్ తదితర పథకాలు ప్రవేశపెట్టారన్నారు. సర్కారు దవాఖానల్లో సౌలత్‌లు బాగున్నాయని, నేడు 80 శాతం కాన్పులు జరుగుతున్నాయని, ప్రైవేటు దవాఖానలకు వెళ్లడం లేదన్నారు. కరెంట్ కోసం బయికాడా పడుకొని కండ్లకు ఒత్తులు వేసుకొని చూసే రోజులు చూశామన్నారు. సీఎం కేసీఆర్ కృషితో కరెంట్, మంచినీళ్ల బాధలు పోయాయని, కాళేశ్వరంతో ఇప్పుడు రైతుల పొలాల వద్ద బాయి దంగదు బోరు ఎండదన్నారు. కాళేశ్వరంతో ఎండకాలంలో నీళ్లు చూస్తున్నామని, చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయన్నారు. వానకాలంలో మొగులుకు ముఖం పెట్టి చూసే రోజులు పోయాయని, కాలం కాకపోతే కాళేశ్వరం నీళ్లతో పంటలు పండించుకుంటున్నామని తెలిపారు.గతంలో ఊర్లలో కాలం కాలే కైకిలు దొరుకుతాలేదనే రోజులు చూశామని కానీ, ప్రస్తుతం కైకిలోల్లు దొరుకుతాలేరని మట్లాడుకుంటున్నారన్నారు. ఛత్తీస్‌గఢ్ నుంచి మగ కూలీలు వస్తారని ఊహించామన్నారు. రైతు విలువ పెంచి, గౌరవం పెంచింది కేసీఆర్ అన్నారు. కరోనా సమయంలో 10కిలోల బియ్యం పంపిణీ చేశామని గుర్తుచేశారు. గజ్వేల్ గౌరవాన్ని పెంచిన కేసీఆర్‌ను మంచి మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. బయ్యారంలో కాలికి మట్టి అంటకుండా గల్లీగల్లీకి సీసీ రోడ్లు వేశామన్నారు. గతంలో గ్రామాల్లోని చెరువులు ఎండితే వార్త ఇప్పుడు చెరువులు నిండితే వార్త అవుతుందన్నారు. ప్రతిఒక్కరూ సద్దితిన్నరేవు తలవాలే.. అని అప్పుడే మనకు మంచి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చెరుకు చంద్రమోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మధు, నాయకులు రవీందర్‌రావు, అశోక్‌రెడ్డి, మద్దూరి రవీందర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, మద్దిరాజిరెడ్డి, రమేశ్‌గౌడ్, అహ్మద్, స్వామి, మోహన్‌బాబు గ్రామస్తులు పాల్గొన్నారు.



కొండపాకలో మండల సమీకృత భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు

# ఐవోసీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి

కొండపాక (కుకునూరుపల్లి), అక్టోబర్ 3 : కొండపాక మండల కేంద్రంలో రూ.7.82 కోట్లతో చేపట్టిన మండల సమీకృత కార్యాలయాన్ని మంగళవారం ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి మోడల్ సమీకృత భవనం కొండపాకలో ప్రారంభించడం విశేషం. సమీకృత కార్యాలయ ప్రారంభం అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కుర్చీలో ఎంపీపీ ర్యాగల్ల సుగుణాదుర్గయ్యను, ఎంపీడీవో రాంరెడ్డిని, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ చల్లా శ్రీనివాస్‌ను, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డిని, ఏవో ప్రియదర్శినిని మంత్రి హరీశ్‌రావు వారి స్థానాల్లో కూర్చోపెట్టి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సేవలు ఒకే దగ్గర లభించేలా ప్రభుత్వం సమీకృత భవన నిర్మాణాలను చేపట్టిందన్నారు. మండల సమీకృత భవనం అద్భుతంగా ఉందని మంత్రి కితాబు ఇచ్చారు. మంత్రి హరీశ్‌రావుకు ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ అనంతుల అశ్విని, ఎన్‌ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణారవీందర్, వైస్ ఎంపీపీ దేవీరవీందర్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షురాలు చిట్టి మాధురి, కొండపాక ఎంపీటీసీలు ఆరుట్ల లక్ష్మీకనకయ్య, మంచాల అనసూయకనకరాములు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చింతల సాయిబాబా గౌడ్, భారత జాగృతి సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి అనంతుల ప్రశాంత్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశం చూపు తెలంగాణ వైపు..

- కేసీఆర్ లేకపోతే రాష్ట్రంలో చీకట్లే
- రాబోయే రోజుల్లో బీజేపీ నాయకులకు డిపాజిట్ దక్కదు
- కాంగ్రెస్ గ్యారంటీ స్కీములు పచ్చి బోగస్
- సీఎం కేసీఆర్ పాలనలో ఇంటింటా సంక్షేమ ఫలాలు
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాటలకు ప్రజలు ఆగం కావొద్దు
- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



గోవిందాపూర్‌లో కమ్యూనిటీహాల్ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

రాయపోల్, అక్టోబర్ 3 : దేశం చూపు తెలంగాణ వైపు చూస్తున్నదని, సీఎం కేసీఆర్ లేకపోతే రాష్ట్రం చీకట్లే ఉండేదని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండలంలోని కోనాయపల్లిలో యాదవ సంఘం నూతన భవనం, గోవిందపూర్, ఉప్పర్‌పల్లి గ్రామాల్లో కమ్యూనిటీహాల్ భవనాల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే ఇతర పార్టీల నాయకులు మాయమాటలు చెబుతారని, ప్రజలు ఆగం కావొద్దన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదన్నారు. గత ప్రభుత్వాలు ప్రజల సమస్యలను పట్టించుకోలేదని, ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు ఎందుకులేవని ఆయన ప్రశ్నించారు. ఉప ఎన్నికల్లో మోసపోయి బీజేపీని గెలిపిస్తే ప్రజలకు చేసిందేమీలేదని ఆయన విమర్శించారు. ప్రజలు అలోచించి ఓట్లు వేయాలని, పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### కొత్త ప్రభాకర్‌రెడ్డికే మా మద్దతు

నిరుపేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నట్లు దౌల్తాబాద్ మండలం కోనాయపల్లి గ్రామస్తులు తెలిపారు. దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామ రిటైర్డు ఉద్యోగి, సీనియర్ నాయకుడు కొత్త నర్సింహారెడ్డి నివాసంలో సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రహరీ, చెరువు వద్దకు వెళ్లాలంటే ఇబ్బంది ఉందని, కల్వర్టు నిర్మించాలని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎంపీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారవీందర్, వైస్ ఎంపీపీ అల్లి శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు రహీమొద్దీన్, సర్పంచ్ రామాగౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పూజితా వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు

దుబ్బాక టౌన్, అక్టోబర్ 3 : దుబ్బాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్‌ఎస్ పార్టీలో జోరుగా చేరికలు కొనసాగుతున్నట్లు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి గ్రామ సర్పంచ్ పల్లె సుగుణాసుదర్శనం బీజేపీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. వారితో పాటు బీజేపీకి చెందిన 15మంది కార్యకర్తలు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సర్పంచ్‌కు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

# జయశంకర్ స్ఫూర్తితోనే తెలంగాణ

- కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే ఆగమే
- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



మిరుదొడ్డిలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

మిరుదొడ్డి, అక్టోబర్ 3 : ప్రొఫెసర్ జయశంకర్ సారు చూపిన బాటలో సీఎం కేసీఆర్ పయనిస్తూ తెలంగాణ సాధించి, సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మిరుదొడ్డిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సారు, తెలంగాణ తల్లి విగ్రహాలను మంగళవారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు తోట కమలాకర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 14 ఏండ్లు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేయడానికి కాంగ్రెస్, బీజేపీలు కుయుక్తులు పన్నుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోతే గోస పడుతామని సూచించారు.

### మూడేండ్లలో కాళేశ్వరం పూర్తి

చైనా తర్వాత అంత్యంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టును మూడేండ్లలో నిర్మించిన ఘనత ప్రపంచంలో సీఎం కేసీఆర్‌కు దక్కిందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అడ్డుకోడానికి కాంగ్రెస్ నాయకులు కోర్టుల్లో కేసులు వేసినా ప్రజల ఆశీర్వాదంతో పూర్తిచేసి తాగు, సాగునీరు సీఎం కేసీఆర్ అందిస్తున్నారని తెలిపారు.

### గ్యారంటీ లేని పథకాలతో వస్తున్న కాంగ్రెస్

గ్యారంటీ లేని పథకాలతో తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి వారెంట్ లేని కాంగ్రెస్ నాయకులు వస్తే ఆగం కావొద్దని సూచించారు. ఢిల్లీలో నుంచి ఆర్డర్ వస్తేనే అమలు చేసే కాంగ్రెస్, బీజేపీ నాయకులు కావాలా..? గంటలో నిర్ణయం తీసుకొని అమలు చేసే సీఎం కేసీఆర్ కావాలో..? ప్రజలు ఆలోచించాలని కోరారు.

### బీజేపీకి ఓటేస్తే బోర్లకు మీటర్లు..

'బీజేపీకి ఓటు వేస్తే బోరు బావుల కాడ మోటర్లకు మీటర్లు పెడతారని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బొంపల్లి మనోహర్‌రావు, ఎంపీపీ గజ్జల సాయిలు, జడ్పీటీసీ సూకురి లక్ష్మిలింగం, దుబ్బాక ఆత్మకమిటీ చైర్మన్ నమిలె భాస్కరాచారి, వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, సర్పంచ్ రాములు, ఎంపీటీల ఫోరం మండల అధ్యక్షుడు బాల మల్లేశం గౌడ్, ఎంపీటీసీలు నర్సింహులు, లక్ష్మీమల్లయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, నాయకులు గొల్ల రాములు, గొట్టం బైరయ్య, ధర్మారం బాబు, పరశురాములు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

★ Wanted Civil Engineer (Narayankhed Project) Mechanical Engineer (Sadsivpet, Factory) Mobile: 9346349908. Mail: expeeengineeringhr@gmail.com
NT-318387